**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

**Cell: 9247819181 8309605189**



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA






హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 20 జనవరి 2025 పేజీలు : 5 వెల : 2.00


## రేషన్ కార్డుల్లో కొత్త సభ్యులను చేర్చేందుకు అవకాశం




కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి ఇప్పటికే సర్వే కొనసాగుతుండగా పాత రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్ల ను చేర్చుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లను చేర్చేందుకు వివిధ సందర్భాల్లో ప్రజలు ఇప్పటికే అప్లయ్ చేసుకున్నారు. చాలా ఏండ్ల నుంచి ఈ అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. కుటుంబ సభ్యులను చేర్చేందుకు సంబంధించిన లిస్టులను శనివారం ప్రభుత్వం నుంచి జిల్లాలకు లిస్టు చేరింది. సివిల్ సప్లయ్ కమిషనర్ ఆఫీసు నుంచి జిల్లా సివిల్ సప్లయ్ అధికారులకు లిస్టులు వచ్చాయి. కామారెడ్డి జిల్లాలో 60,472 మందితో కూడిన లిస్టు చేరింది. ఈ ప్రక్రియ పరిశీలనకు సంబంధించి గైడ్ లైన్స్ రావాల్సి ఉంది. 60,472 మందిలో కొన్ని క్షేత్ర స్థాయిలో ఇది వరకే పరిశీలన జరిగి ఉన్నాయి. రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ లాగిన్ లో 27,617, తహసీల్దార్ లాగిన్ లో 3,261, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి లాగిన్‌లో 29,594 ఉన్నాయి. జిల్లాలో పాత రేషన్ కార్డులు 2 లక్షల 53 వేలు ఉన్నాయి. ఏండ్ల తరబడి వీటిలో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చలేదు. కొత్త రేషన్? కార్డుల కోసం 21,841 అప్లికేషన్ల లిస్టు వచ్చింది. క్షేత్ర స్థాయిలో సర్వే ప్రక్రియ సాగుతోంది. ఈ నెల 20 లోగా సర్వే కంప్లీట్ చేస్తారు. 21 నుంచి 24 వరకు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి అర్హులైన వారి పేర్లను చదివి వినిపిస్తారు.

## మహిళల ఖాతాల్లోకి రూ.12వేలు మంత్రి సీతక్క



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక సంక్షేమాన్ని పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించింది. 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకం కింద సంవత్సరానికి రూ. 12వేల ఆర్థిక సహాయాన్ని మహిళల ఖాతాల్లో నేరుగా జమ చేయనున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. ఈ పథకం దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని విభిన్నమైనది అని మంత్రి వివరించారు. ఈ పథకం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడటం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. పథకంలో భాగంగా ఈ నెల 26న మొదటి విడతగా రూ. 6వేలు మహిళల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. మహిళల ఆర్థిక స్వావలంబనతో పాటు కుటుంబ స్థిరత్వానికి ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి ఆధార్ నంబర్లను సరిగ్గా నమోదు చేయలేదని, డేటా ఎంట్రీలో కొన్ని పొరపాట్లు జరిగాయని మంత్రి గుర్తించారు. ఈ పొరపాట్లను సరిదిద్దేందుకు సంబంధిత అధికారులను తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందించే ప్రతి పథకం ప్రజలకు పూర్తిస్థాయిలో చేరేలా చూడాలన్నారు.

భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఇల్లందులో దారుణం లోన్ యాప్

## వేధింపులతో యువకుడు ఆత్మహత్య





ఆన్ లైన్ లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులు తట్టుకోలేక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణానికి చెందిన లోధ్ సంతోష్(21) గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. ఇల్లందు నాలుగో వార్డ్?కు చెందిన సంతోష్ ఆన్?లైన్?లో ఓ యాప్ ద్వారా రూ. లక్ష వరకు లోన్ తీసుకున్నాడు. అందులో కొంత తిరిగి చెల్లించాడు. ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో మిగిలిన కిస్తీలు కట్టలేక పోయాడు. దీంతో యాప్ నిర్వాహకులు ఫోన్లు చేస్తూ వేధించడంతో పాటు కుటుంబసభ్యుల ఫొటోలను మార్ఫింగ్ చేసి అందరికి పంపుతామని బెదిరించడంతో శుక్రవారం రాత్రి గడ్డి మందు తాగాడు. అంతకుముందు ఫ్రెండ్స్ కు చనిపోతున్నట్లు మెసేజ్ పెట్టాడు. కుటుంబసభ్యులు ఖమ్మం ఆసుపత్రికి తీసుకెళ్లగా, చికిత్స పొందుతూ శనివారం చనిపోయాడు.

## పథకాల లబ్ధిదారుల ఎంపిక పై ప్రజలు ఆందోళన చెందొద్దు



ప్రభుత్వ పథకాల అమలుకు జరుగుతున్న లబ్ధిదారుల ఎంపికపై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఆదివారం ఎర్రుపాలెం మండలంలోని పలు గ్రామాల్లో అభి వృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఈనెల 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ మొదలవుతుందన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి 12వేల రూపాయలు ఇవ్వబోతున్నామని తెలిపారు. రాష్ట్రంలో భూమి లేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి 12వేలు ఇస్తామని.. రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతీ కుటుంబానికి ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డు ఇస్తుందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు లబ్ధిదారులను గ్రామ సభల్లో నిష్పక్షపాతంగా పారదర్శకంగా ఎంపిక చేస్తారన్నారు. లబ్ధిదారుల జాబితా ఎక్కడో తయారు కాదు. ఇందులో అపోహలు, అవమానాలు పెట్టుకోవద్దని తెలిపారు.

## కుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం



ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో ఆదివారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అక్కడి సెక్టార్ 19లో భక్తులు, సాధువుల కోసం వేసిన గుడారాల్లో రెండు వంట గ్యాస్ సిలిండర్లు ప్రమాదవశాత్తు పేలి మంటలు చెలరేగాయి. దీంతో గుడారాల్లోని భక్తులు భయంతో పరుగులు తీశారు. మొత్తం ముప్పై దాకా గుడారాలు మంటల్లో దగ్ధమయ్యాయి. అగ్ని ప్రమాద సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్లతో ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేస్తున్నారు. మంటల ధాటికి గుడారాల్లో ఉన్న వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. కుంభమేళాకు ఆదివారం ఒక్కరోజు 17 లక్షల మంది భక్తులు విచ్చేశారు. ఇప్పటివరకు 7 కోట్లకుపైగా భక్తులు కుంభమేళాకు విచ్చేసి పవిత్ర స్నానమాచరించారు.


మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

epaper


చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


కొమురవెల్లి మల్లికార్జున స్వామి జాతరలో

## భక్తుల ప్రత్యేక పూజలు




ప్రముఖ పుణ్యక్షేత్రం కొముర వెల్లి మల్లికార్జున స్వామి జాతరకు భక్తులు పోటెత్తారు. సంక్రాంతి తర్వాత వచ్చిన తొలి ఆదివారం కావడంతో భారీగా భక్తులు తరలివచ్చి మల్లన్నను దర్శించుకుంటున్నారు. రెండున్నర నెలల పాటు కొనసాగనున్న ఈ జాతర.. ఉగాదికి ముందు వచ్చే ఆదివారంతో ముగియనుంది. మల్లన్నకు ప్రతి ఆదివారం విశేష కార్యక్రమాలు నిర్వహిస్తారు. భక్తులు బోనాలతో ఆలయానికి వెళ్లి స్వామి, అమ్మవార్లకు నైవేద్యం సమర్పిస్తారు. పట్నం వేసి కల్యాణం జరిపించి మొక్కు తీర్చుకుంటారు. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలి వస్తున్నారు. భక్తుల కోసం ఆలయ పరిసరాల్లో అధికారులు ఏర్పాట్లు చేశారు. రాజగోపురం పక్కన ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటుచే శారు. వాటిపై చలువ పందిళ్లు వేయించారు. రేపు స్వామివారి కల్యాణ వేదిక వద్ద పెద్ద పట్నం, అగ్ని గుండాల కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

# సక్రమమే కానీ అంత అక్రమ దందానే




**కల్వకుర్తి. జనవరి.19.మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలో కాలం చెల్లని మందు కలకలం రేపింది.ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా కల్వకుర్తిలో తీరు మారని ఎక్సైజ్ అధికారులు.కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు.బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వహిస్తున్నారు. కల్వకుర్తి పట్టణంలోని గత వారం రోజులు క్రితం గౌతమ్ వైన్ షాపులో గడువు అయిపోయిన బీరు సీసాలు దర్శనమిచ్చాయి.దాదాపు ఒక నెల రోజుల పాటు మందుబాబులకు కిక్కే కిక్కు ఇదే ఆసరాగా చేసుకొని కల్వకుర్తి పట్టణంలోని కొన్ని వైన్ షాపులు గడువు ముగిసిన బీరు సిసలు అమ్మినట్టు సమాచారం.ఈ విషయాన్ని ఎక్సైజ్ అధికారులు కప్పిపుచ్చారు కనీసం విలేకరులకు సమాచారం ఇవ్వలేదు.కొందరు ఇట్టి విషయంలో ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించు కొని కల్వకుర్తి ఎక్సైజ్ అధికారులు.వైన్ షాపులలో దొరకాల్సిన బీర్లు బెల్ట్ షాపులలో దొరుకుతున్నాయి. బెల్ట్ షాపులలో బీర్లు అధిక ధరలకు50 రూపాయలు ఎక్కువ తీసుకొని అమ్ముతున్నారు. ఈ తథాంగం ఎక్సైజ్ అధికారుల కనుసనల్లో నడుస్తుంది. ఎక్సైజ్ అధికారులకు గుడుంబా తయారీదారులు మామూలు ఇవ్వకపోవడంతో గిరిజనులపై ప్రతాపం చూపుతూ వారిపై దాడులు చేసి భయం భ్రాంతులకు గురి చేస్తున్నారు కానీ గ్రామాలకు తిరుగుతున్న బొలెరో వాహనంలో బెల్టు షాపులకు బీర్లు సప్లై చేస్తున్న చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాపులలో మద్యం అధిక ధరలకు అమ్ముతూ మందుబాబులకు చుక్కలు చూపిస్తున్న వైన్స్ యజమానులు,కల్వకుర్తి నియోజకవర్గంలో పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న బెల్టు షాపులపై చర్యలు తీసుకోకపోవడంతో కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు.ఇప్పటికైనా కండ్లు తెరిచి ఎక్సైజ్ అధికారుల తీరు మారాల్సిన అవసరం ఉందని కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు కోరుచున్నారు.

## మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 19 ( మన వార్తా ప్రతినిధి)**
ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలానికి చెందిన 84మంది లబ్ధిదారులకు రూ. 30లక్షల 78వేలు విలువ చేసే చెక్కులను అందించారు. క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, మండల అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, మంగీలాల్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, డైరెక్టర్ నగేష్ గౌడ్, రామసహాయం అరవింద్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాం రెడ్డి, విక్రమ్ రెడ్డి, ఇస్లావత్ రవి, ఉప్పునూతల నాగేశ్వరరావు, చీమ్లా, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ న్యాయమైనది



**-లి పౌర హక్కుల సంఘం...**
**-లి ఎమ్మార్పీఎస్ కు సి.ఎల్.సీ సంపూర్ణ మద్దత్తు...**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 19 ( మన వార్తా ప్రతినిధి )**
ఎస్సీ వర్గీకరణ (ఎబిసిడిల) కు పౌర హక్కుల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దత్తు తెలియజేస్తుందని ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర నాయకులు ఎస్.ఉపేందర్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఆదివార స్థానిక విలేకరుల తో మాట్లాడారు. ఇటీవల ఎస్సీ వర్గీకరణ అంశం వివాదస్పదంగా మారడం శోచనీయమన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వాల అవకాశవాద రెండు నాలుక ల ధోరణి వల్ల మరింత వివాదాస్పదం అయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వివాదానికి కారణమైన పాలకుల వైఖరిని ఎడగట్టటం కోసం ఆయా సంస్థలు షయమనం పాటించాలని కోరారు. అసెంబ్లీలో చట్ట బద్ధత తీసుకురావాల్సిన అవసరం కాంగ్రెసు పై ఉందని ఆయన అన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించబడుతాయి



**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు వెల్లడి...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**
అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించబడతాయని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. ఆదివారం రోజు పోచంపల్లి మండలం దేశముఖ్ గ్రామం , చౌటుప్పల్ మండలం డి నాగారం , చౌటుప్పల్ మున్సిపాలిటీ , నారాయణపూర్ మండలం కొత్లాపురం గ్రామంలో రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇండ్లు వివిధ పథకాల అమలు కోసం సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న తీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంబిస్తున్న విధానాలను , సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను పరిశీలించారు. సాగుకు యోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన అందరికి రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందని , ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. ప్రజా పాలల్లో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించడం జరుగు తుందన్నారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారికి ఈ పథకం వర్తిస్తుంది అన్నారు. గ్రామ సభలో , వార్డులలో , ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించిన వాటిని కూడ పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందన్నారు. పేదవాని సొంత ఇంటి కల నిజం చేయడం కోసం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గ్రామ సభల ద్వారా ఈ నాలుగు పథకాల ప్రాథమిక అర్హుల ఎంపిక జరుగుతుందన్నారు. నిరుపేద కుటుంబాలకు లబ్ధి చేకురే విధంగా పారదర్శకంగా ఈ సర్వే చేపట్టినట్టు తెలిపారు. అదే విధంగా ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి , జిల్లా వ్యవసాయాధికారి గోపాల్ , మండల ప్రత్యేక అధికారులు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న సేవలో బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత



**ప్రత్యేక ఆశీర్వచనం చేసిన అర్చకులు..లడ్డు ప్రసాదాన్ని అందజేసిన ఆలయ అధికారులు**
**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత కుటుంబ సమేతంగా వేములవాడ రాజరాజేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనం అందజేసిన అనంతరం ఆలయ అధికారులు స్వామి వారి లడ్డుప్రసాదం బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బలరాం కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## లంబాడీ హక్కుల పోరాట సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్‌గా నునావత్ బాలాజీ నాయక్

# కన్వీనర్ గా గుగులోత్ మోహన్ నాయక్ నియమకం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 19 ( మన వార్తా ప్రతినిధి )**
ఈరోజు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన లంబాడీ హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో లంబాడీ హక్కుల పోరాట సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ గా నునావత్ బాలాజీ నాయక్, కో కన్వీనర్ గా గుగులోత్ మోహన్ నాయక్ లను నియమిస్తూ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్ నియామక పత్రాలు అందిచారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతి హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ కి, న్యాయవాది- ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ కి, జాతీయ ప్రధాన కార్యదర్శి కోటియ నాయక్ కి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్ కి, రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మణ్ చదర్ నాయక్ కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ నాయక్ కి జాతీయ రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

# ఉచితం సరే మహిళల ఆత్మాభిమానం ఎక్కడ



**జహీరాబాద్, జనవరి 19 (మన వార్తా):** ప్రభుత్వ ఉచిత పథకాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణ పథకం మహిళల ఆత్మాభిమానాన్ని కించపరిచేవిధంగా ఉందని మహిళలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం మహిళలకు బస్సు ఉచిత ప్రయాణం కల్పించినప్పటి నుండి వారి వారి అవసరాల నిమిత్తం బస్సు ప్రయాణం చేస్తున్న మహిళల సంఖ్య పెరిగింది. కానీ అందుకు అనుగుణంగా మహిళల ప్రయాణానికి సరిపోయే బస్సులను పెంచలేక పోయారు. అధికారుల, పాలకుల నిర్లక్ష్యంతో బస్సు ప్రయాణం చెయ్యడానికి మహిళలు నానా తంటాలు పడుతున్నారు. అందులో భాగంగా జహీరాబాద్ డిపో పల్లె వెలుగు బస్సులో ప్రయాణానికి ప్రయత్నించిన ఓ మహిళకు బస్సులో సీటు దొరకకపోయే సరికి బస్సు టాప్ పై ఎక్కి కూర్చోవడానికి ఇబ్బంది పడింది. మహిళలను గౌరవిద్దాం, మహిళల అతభిమానాన్ని కపడుదాం అని అధికారులు బస్సులో గొప్పగా రాతలు రాయిస్తున్నప్పటికి, చేతల్లో మాత్రం మహిళల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

# సిఎం ఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఉజ్వల్ రెడ్డి



**జహీరాబాద్, జనవరి 19 (మన వార్తా):** కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం సీనియర్ నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. జహీరాబాద్ నియోజకవర్గం ఆయా గ్రామాలకు చెందిన సిఎంఆర్ఎఫ్ బాధితుల చెక్కులను ఉజ్వల్ రెడ్డి జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ గెస్ట్ హౌస్ లో 14 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ యంపిటిసిలు, మాజీ సర్పంచులు, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి




**-ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్...**
**ఇల్లంతకుంట జనవరి: 19 (మన వార్త ప్రతినిధి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచనల మేరకు ఆదివారం రోజున ఇల్లంతకుంట పోలీస్ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ చాలామంది ద్విచక్ర వాహనా చోదకులు హెల్మెట్ ధరించని కారణంగానే మృత్యువాత పడుతున్నారని తెలిపారు.తలకు తీవ్ర గాయాలు పాలై సరైన చికిత్స అందగా ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు.వాహనదారులు ప్రతి ఒక్కరూ సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ ధరించడంతో కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరించారు.అతి వేగంగా మరియు మద్యం సేవించి వాహనం నడపకూడదని,మైనర్లకు బైకులు ఇవ్వకూడదు అని,ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండవలెను అని అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యం తో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తో పాటు పోలీస్ సిబ్బంది మండల ప్రజలు పాల్గొన్నారు.

# ఆశ చూపారు సొమ్ము కాజేశారు




SSO

**-ఎస్,ఎస్,ఓ యాప్ పేరుతో నిర్వాహకుల మాయాజాలం...**
**-మొదట్లో డబ్బులు జమ చేసి..ఇప్పుడు విత్ డ్రా ఆప్షన్ క్లోజ్...**
**శంకరపట్నం:జనవరి19(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
అమాయకత్వంతో కొందరు.. అత్యాశతో మరి కొందరు మోసపోతున్నారు. రోజుకో సైబర్ నేరం వెలుగు చూస్తున్నా తదితర యాప్ లు, వెబ్ సైట్ల వలకు చిక్కి మోసపోతున్న వారి సంఖ్య తగ్గడం లేదు. పోలీసులు,మీడియా ఇలాంటి అంశాల పట్ల అవగాహన కల్పిస్తున్నా అత్యాశకు పోయి పెట్టుబడులు పెడుతున్నారు. ఇలా కొందరి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న ఎస్,ఎస్,ఓ అనే యాప్ నిర్వాహకులు వారిని బురిడీ కొట్టించారు. పెట్టుబడికి రెట్టింపు డబ్బులు వస్తాయని ఆశ చూపి రూ. కోట్లల్లో ముంచారు. శంకరపట్నం మండలంలోని ముత్తారం,కన్నాపూర్, రాజాపూర్,మొలంగూర్,కేశవపట్నం గ్రామాలతోపాటు వివిధ గ్రామాలలో ఎస్,ఎస్,ఓ అనే యాప్ ను డౌన్లోడ్ చేసుకుని నిర్వాహకులు పంపే సోలార్ మీద వేల నుండి లక్షల వరకు పెట్టుబడి పెట్టారు.చైన్ సిస్టంకు చెందిన ఈ యాప్ లో ఒకరు లాగిన్ అయ్యి ఇతరులను చేర్పించవలసి ఉండటంతో ఈ వ్యవహారం మండలంలోని అన్ని గ్రామాలకు పాకింది.మొదట్లో డబ్బులు బాగానే రావడంతో నిజమేనని నమ్మి భారీ మొత్తంలో పెట్టుబడులు పెట్టారు.ఆశ పడిన కొందరు ఏకంగా అప్పులు తెచ్చి మరీ రూ.ఒక లక్షా నుండి 5 లక్షల వరకు పెట్టుబడి పెట్టినట్లు తెలుస్తుంది. మండల వ్యాప్తంగా సుమారు రూ.కోట్లల్లో పెట్టుబడులు పెట్టి మోసపోయినట్లు గ్రామాలలో చర్చించుకుంటున్నారు.ఈ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా కొన్ని వేల కోట్లతో చేతులెత్తేసినట్లు తెలిసింది. కనిపించని విత్ డ్రా ఆప్షన్‌వేలు,లక్షల్లో పెట్టుబడి పెట్టిన వారికి సంక్రాంతి తర్వాత యాప్ నిర్వాహకులు షాక్ ఇచ్చారు. యాప్ లో డౌన్లోడ్,పెట్టుబడులకు సంబంధించిన ఆప్షన్లు పనిచేస్తున్నా డబ్బులు విత్ డ్రా చేసుకునే ఆప్షన్ కనిపించడం లేదు దీంతో మోసపోయామని గ్రహించిన బాధితులు లబోదిబోమంటున్నారు. మోసపోయిన వారిలో అమాయక ప్రజలే కాకుండా ప్రభుత్వ ఉద్యోగులు,విద్యావంతులు లీడర్లుగా చలామణి అవుతున్న రాజకీయ నాయకులు ఉండడం గమనర్హం.

# ఎస్సీ వర్గీకరణ పోరాటానికి కదిలి రావాలి...



**-వెయ్యి గొంతులు-లక్ష డబ్బులతో మహా ప్రదర్శన...**

**ఇల్లంతకుంట జనవరి: 19 (మన వార్త ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో వైశ్యభవన్ ఫంక్షన్ హాలులో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది,ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు ప్రభాకర్ మాట్లాడుతూ.ఫిబ్రవరి 7న,హైదరాబాద్ లో మంద కృష్ణ మాదిగ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న"వెయ్యి గొంతులు-లక్ష డప్పుల"మహా ప్రదర్శనకు ఇల్లంతకుంట మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేయాలి ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా కొనసాగుతున్న పోరాటం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని,డప్పులు భుజాన వేసుకొని పెద్ద సంఖ్యలో హైదరాబాద్ తరలి రావడానికి సిద్ధం కావాలని కోరుతూ.అనంతరం నిన్నటి రోజున గోదావరిఖని ప్రెస్ మీట్ లో మాల మహనాడు జాతీయ అధ్యక్షులు పసుల రామ్మూర్తి ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ వారిని కొట్టి చంపుతామణి మాదిగ కులస్థులను బెదిరింపులకు గురిచేస్తూ దురుసుగా మాట్లాడి అనుచిత వాక్యాలు చేసిన పసుల రామ్మూర్తి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంఎస్పి రాజన్న సిరిసిల్ల జిల్లా అధికార ప్రతినిధి గుండ్రేడ్డి రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్, సావనపెల్లి రాకేష్,మాదిగ దండోరా కళామండలి జిల్లా ఉపాధ్యక్షులు పసుల బాల్ రాజు మాదిగ మండల ఉపాధ్యక్షులు పట్నం మహేందర్ మాదిగ,ప్రధాన కార్యదర్శి సావనపెల్లి శంకర్ మాదిగ,సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేష్ మాదిగ మండల సీనియర్ నాయకులు తడ్కపెల్లి భూమయ్య,పసుల వెంకట్,ర్యాగటి దేవదాసు,గన్నేరం నర్సయ్య,కాసుపాక శంకర్,బడుగు లింగం,కాసుపాక రాములు,పసుల బాబు,ర్యాగటి రమేష్,మండలంలోని అన్ని గ్రామాల మాదిగ అధ్యక్షులు,కళాకారులు,కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఇల్లంతకుంట జనవరి: 19 (మన వార్త ప్రతినిధి)**

ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 2005-2006 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చదువుకున్న పాఠశాలలో ఆదివారం రోజున జరుపుకోవడం జరిగింది.19 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఒకరికి ఒకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు చదివిన బడి పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు.నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ చదువుతో ఈ రోజున వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులకు విద్యార్థులు అందరూ కలిసి ఉపాధ్యాయులను శాలువా మెమొంటోలతో సత్కరించి వారి ఆశీస్సులు స్వీకరించారు.దాదాపు 19 ఏళ్ల తర్వాత అందరు కలుసుకోవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.

# ప్రజా సమస్య ఏదైనా పరిష్కారానికి కృషి చేస్తా




**కల్వకుర్తి మన వార్తా ప్రతినిధి.జనవరి 19**

**-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి..**

కల్వకుర్తి నియోజకవర్గం లోనివెల్దండ.కుప్పగండ్ల గ్రామంలోఐక్యత ఫౌండేషన్ సహకారంతో నిర్మించినఉచిత నీటిశుద్ధికేంద్రాన్నిప్రారంభించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్. టి ఏ.ఎస్. కే.సీ.ఓ.ఓ.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామంలో కుప్పగండ్ల గ్రామస్తులు గత కొన్ని రోజులుగా తీవ్ర త్రాగు నీటి కొరతతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక నాయకుల ద్వారాతెలుసుకొన్న రాఘవేందర్ రెడ్డి.తన సొంత నిధులతో ఐక్యత ఫౌండేషన్ ద్వారాదాదాపురూ.3,00,000(మూడు లక్షలతో) మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ఈ రోజు ప్రారంభించారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూకుప్పగండ్ల గ్రామంలో పర్యటించడం ఆనందంగా ఉందని,గ్రామంలో ఎప్పుడు ఏ సమస్య ఉన్న ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని త్రాగు నీరు అనేది ప్రజల ఆరోగ్యాన్ని సంబంధించిన విషయం అని,అలాంటిది మనం త్రాగే నీరు సురక్షితంగా ఉంటేనే మనంఆరోగ్యంగాఉంటామని,ఐక్యత ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో ప్రజలు ఎవ్వరు కూడా త్రాగునీటి సమస్యలతో ఇబ్బందులు పడొద్దని నియోజకవర్గం వ్యాప్తంగా పెద్ద ఎత్తున మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి సురక్షిత మంచి నీరు అందించే ప్రయత్నం చేస్తున్నామని,ఇంకా ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఇలాంటి సేవలు భవిష్యత్ లో కూడా ఇంకా పెద్ద ఎత్తున అందిస్తామని తెలియజేశారు.

# ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి



**గంభీరావుపేట జనవరి 19 మన వార్త (ప్రతినిధి )**

ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వం వెంటనే అమలుచేయాలని గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట లో మాదిగ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు .ఈ సందర్బంగా మాట్లాడుతూ గత 30 ఏళ్లు కొట్లాడి సుప్రీంకోర్టు ద్వారా సాధించుకున్న వర్గీకరణ మాదిగ ల హక్కు అని అన్నారు.వర్గీకరణ ద్వారానే ఎస్సీ ఉపకులాలకు లబ్ధి చేకూరుతుందని,తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నిండు అసెంబ్లీలో మాదిగ, ఉపకులాలకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు



**-ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మరియు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 19( మన వార్త ప్రతినిధి )**ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలి సమిష్టిగా రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు కృషి చేద్దాం కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటుచేసిన ఈ అవగాహనా సదస్సులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మరియు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్‌లిజాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఈ రోజు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహనా సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని స్థానిక కొత్తగూడెం క్లబ్ లోని ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు.కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్లోని సీఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మరియు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 300 మంది స్థానికులు పాల్గొన్నారు.ముందుగా ఎస్పీ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో కొత్తగూడెంలో ట్రాఫిక్ సమస్యను,పార్కింగ్ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు.ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడంలో పోలీసు వారు చేపట్టే కార్యక్రమాలకు పట్టణ ప్రజలందరూ సహకరించాలని కోరారు.అదే విధంగా జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్ నియమ,నిబంధనలు పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా కొత్తగూడెం పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు ముఖ్యమైన ప్రదేశాలలో చేయవల్సిన మార్పుల గురించి,ట్రాఫిక్ సిగ్నల్స్ యొక్క నిరంతర పనితీరు మరియు సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి వివరించారు. అదేవిధంగా జిల్లాలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ సంబంధిత శాఖలతో సమన్వయం పాటిస్తూ నివారణా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.అనంతరం కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన కలిగి ఉండి జిల్లా పోలీస్ శాఖకు సహకరించాలని తెలిపారు.కొత్తగూడెం పట్టణ వ్యాప్తంగా నూతనంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు నిధులు సమకూరుస్తామని అన్నారు.వ్యాపారస్తులు,ఆటో డ్రైవర్లు మరియు పట్టణ ప్రజలు ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా పోలీస్ వారి సూచనలను పాటించాలని అన్నారు.అన్ని శాఖల వారు సమిష్టిగా ట్రాఫిక్ నియంత్రణ మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలనిసూచించారు.అనంతరం జాతి రోడ్డు భద్రత మాస ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**జమ్మికుంట, జనవరి 19( మన వార్త ప్రతినిధి)**:గత 37 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులు అదే పాఠశాలలో కలుసుకొని తన మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. జమ్మికుంట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-88 బ్యాచ్ కి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరుపుకున్నారు. వివిధ ప్రాంతాలు, వృత్తులలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని తమ మధుర స్మృతులను, చిలిపి చేష్టలను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థులు తమ బాల్య మిత్రులను, ఉపాధ్యాయులను కలుసుకోవడంతో చిన్ననాటి వింతలు విశేషాలు నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులతో ఆనందంగా గడిపారు. పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పి పాఠాలు బోధించి జీవితానికి మార్గ దర్శకులుగా నిలిచిన ఆనాటి గురువులు రామనాథ, విఠల్ రావు, సత్తయ్య, బొందయ్య, బషీరోద్దీన్ గురువులను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లగొండ సదానందం లను ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సత్కరించారు.పూర్వ విద్యార్థులు ప్రస్తుతం పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 250 మంది విద్యార్థులకు ప్లేట్లు బహూకరించారు.ఈ కార్యక్రమంలో గురువులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ఆరోపణలు మానుకోవాలి...



**-కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు మొలుగూరి సదయ్య..**

**జమ్మికుంట, జనవరి 19( మన వార్త ప్రతినిధి)**:బిజెపి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన నిరాధారణ మాటలను ఖండిస్తున్నామని, తప్పుడు ఆరోపణలు మానుకోవాలి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఢిల్లీ రాష్ట్రం శాసనసభ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల పక్షాన పర్యటించి ప్రచారం చేశారని చెప్పారు.ఆ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సహకారంతో అభివృద్ధి దశలో పోతుందని ఢిల్లీ ప్రజలకు వివరించారని తెలిపారు. దీనిని కరీంనగర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు తప్పుడు ఆరోపణలతో చేసిన ప్రకటనను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మాట తప్పని, పార్టీ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి కార్యక్రమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారంటీలతో ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చి గత ప్రభుత్వం చేసిన లోటును సవరిస్తూ ఆరు గ్యారంటీలతో ముందుకు తీసుకు పోతున్నారని తెలిపారు.దేశంలో బిజెపి పార్టీ అప్పుడు హామీలతో ప్రజలను మోసం చేసిందని, ప్రజల అకౌంట్లో బ్లాక్ మనీ వేస్తానని చెప్పింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ పై,ముఖ్యమంత్రి పై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి హెచ్చరించారు.

# సైదాబాద్ రైల్వే గేట్ నాలుగు రోజులు మూసివేత...



**జమ్మికుంట, జనవరి 19( మన వార్త ప్రతినిధి):**

సైదాబాద్ రైల్వే గేట్ నాలుగు రోజులు మూసివేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారి తెలిపారు.జమ్మికుంట, బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ ల మధ్య లెవెల్ క్రాసింగ్ గేట్ నంబర్: 23ఈ, లో అత్యవసర మరమ్మతుల కారణంగా సైదాబాద్ నుండి శాయంపేట గ్రామాల మధ్య కలిపే రహదారిపై గేట్, ఈ నెల 20 నుండి 24 వరకు మూసి వేయబడుతుందని, ఈ దారి గుండా వెళ్లేవారు ప్రత్యామ్నాయ మార్గం చూసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే అధికారి, ఎస్ ఎస్ ఈ నార్త్ పి వే కాజీపేట ఒక ప్రకటనలో తెలిపారు.

# బిజెపి మండల పూర్వ ,నూతన అధ్యక్షులకు సన్మాన కార్యక్రమం



**లక్షెట్టిపేట (మన వార్త రిపోర్టర్ మధు చారి) జనవరి 19 ,** బీజేపీ లక్షెట్టిపేట మండల పార్టీ ఆధ్వర్యంలో మండల శాఖ పూర్వ అధ్యక్షులు బొప్పు కిషన్ మరియు నూతన మండల అధ్యక్షులు గా నియామకం అయినా నాగిరెడ్డి హేమంత్ రెడ్డి కి , జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియామకం అయినా తగరపు గంగన్న లకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు,మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇప్పించే బాధ్యత నాది



**-భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇప్పించే బాధ్యత నాది అంటూ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. అధికారులతో చరవాణిలో మాట్లాడుతూ గ్రామాల్లో నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని సూచించారు. గ్రామాల్లో వస్తున్న వదంతులను ఎవరు నమ్మవద్దని , కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని నిజమైన లబ్ధిదారులను గుర్తించి న్యాయం చేస్తుందన్నారు.

## వేములవాడ రూరల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు



**వేములవాడ జనవరి 19 (మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్ )**వట్టెంలా గ్రామం నుంచి ఫాజూల్ నగర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించిన పోలీసులుబి రోడ్డు భద్రత వారోత్సవాల లో భాగంగా హెల్మెట్ మీద అవగాహన కొరకు హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీ నిర్వహణ -వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రహదారి భద్రత ప్రతీ ఒక్కరి బాధ్యత -వేములవాడ రూరల్ ఎస్ ఐ. మారుతీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ శ్రీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో వట్టెంల గ్రామం నుండి ఫాజల్ నగర్ గ్రామం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి ద్వి చక్ర వాహన దారుల కు హెల్మెట్ మీద అవగాహన కల్పించటం జరిగింది. అని వేములవాడ రూరల్ ఎస్ ఐ.మారుతీ తెలిపారు. ఈ కార్యక్రమంను రూరల్ సీఐ. శ్రీనివాస్ ప్రారంభించారు. ర్యాలీ అనంతరం ద్వి చక్ర వాహనదారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతీ ఒక్క వాహన దారుడు రహదారి భద్రత మీద అవగాహన కలిగి ఉండాలి అని,మద్యం తాగి వాహనాలు నడపవద్దు అని, రాంగ్ రూట్ లో వాహనం నడపటం, ట్రిపుల్ రైడింగ్ చేయరాదు అని, రహదారి ప్రమాదాలతో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు అని మీకోసం మీ కుటుంబం ఎదురుచూస్తుంది కాబట్టి వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త వహిస్తూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ నడపాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్,గ్రామస్తులు, వాహనదారులు రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో గుర్తించి తొలగించాలి



**గంభీరావుపేట జనవరి 19 మన వార్త ప్రతినిధి** కోనరావుపేట, వీర్నపల్లి, ఎల్లారెడ్డి పేట, గంభీరావుపేట మండలాల్లో ఆకస్మిక తనిఖీ వ్యవసాయ యోగ్యం కాని భూములను క్షేత్ర స్థాయిలో గుర్తించి తొలగించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ కోసం గంభీరావుపేట మండలం నర్మాల, గోరంటాలలో సర్వే కొనసాగు తుండగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆయా గ్రామాల్లో సర్వే కొనసాగుతుండగా కలెక్టర్ రికార్డ్స్ పరిశీలించారు. రైతు భరోసా పథకం సాగు చేసే రైతులందరికీ అందుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యంకాని భూములను తొలగించాలని సూచించారు. రేషన్ కార్డుల కోసం పలువురు ప్రజలు కలెక్టర్ ను కోరగా, త్వరలోనే ఇస్తామని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని, ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు.

## మన వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణచేసిన దాస్యం విజయ్ భాస్కర్



**హనుమకొండ జిల్లా (మనవార్త ప్రతినిధి)జనవరి 19:**హనుమకొండ జిల్లా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 58వ డివిజన్ స్నేహనగర్ లో జాగృతి కార్యాలయంలో మనవార్త దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు దాస్యం విజయ్ భాస్కర్ అనంతరం విజయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని విజయ్ భాస్కర్ అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ నిరంతరం ప్రజా శ్రేయస్సు కోరే వాళ్లు జర్నలిస్టులు అని అన్నారు. మన వార్త దినపత్రిక రిపోర్టర్ కొడెపాక శ్రీకాంత్ ని అభినందించారు ఈ కార్యక్రమంలో బాబ్బు, సందెల రాజు తదితరులు పాల్గొన్నారు.

## రెండో డివిజన్ గుండ్ల సింగారం లో సిసి రోడ్లు సర్వే



**హసన్ పర్తి జనవరి 19 (మనవార్త ప్రతినిధి ):**వర్ధన్నపేట నియోజకవర్గం రెండో డివిజన్ పరిధిలోని గుండ్ల సింగారం, గ్రామం లోని జి .వి. ఎస్. ఆర్ .కాలనీ సంబంధించిన సీసీ రోడ్స్ మరియు డ్రైనేజీస్ ,కరెంటు పోల్స్ గురించి పలు అభివృద్ధి పనుల కోసం సర్వేను నిర్వహించడం జరిగింది. ఈ సర్వేలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సింగులాల్, మాట్లాడుతూ తక్షణమే వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, తో మాట్లాడి తక్షణమే సిసి రోడ్లు, డ్రైనేజ్, కాలువలు ఏపీస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే సింగారం అభివృద్ధికి ఎప్పుడూ నేను ఎల్లవేళలా దోహత పడతానని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి అజయ్, గుండ్ల సింగారం గ్రామ అధ్యక్షుడు గాద రాజయ్య ,ఇందిరమ్మ కమిటీ సభ్యుడు నమ్మిళ్ళ భాస్కర్, మాదాసి దయాకర్ ,పుట్ట తిరుపతి, జి. వి .ఎస్. ఆర్ .కాలనీ వాసులు లింగాల జనార్ధన్, కరుణాకర్, కుక్కమూడి వంశీ ,కుక్కల రాజు, మహేందర్, యాకయ్య ,రాజేందర్, తిరుపతి ,సురేష్, యుగంధర్, లక్ష్మయ్య, కిరణ్ ,రవి, రఘు, నాగరాజు, నిరంజన్, వారితో పాటు కాలనీ సభ్యులందరూ ఈ అభివృద్ధి కార్యక్రమంలో పాలుపంచుకోవడం జరిగింది.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన బెంద్రం..



**-బి.టి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతిరెడ్డి..**

**ఇల్లంతకుంట జనవరి: 19 (మన వార్త ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని గాలిపెల్లి-ఆనంతారం గ్రామలలో ఆకస్మికంగా మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బి.టి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతి రెడ్డి,గాలిపెల్లి గ్రామంలో డాక్టర్ వోరగంటి ప్రసాద్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి చిత్రపటానికి నివాళ్ళు అర్పించారు.అనంతారం గ్రామంలో యువకుడు చిట్టి కిరణ్ రెడ్డి,అకాలమరణం చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల యువజన సంఘాల అధ్యక్షులు,నాయకులు మిట్ట పెల్లి.భాగ్యలక్ష్మి,ముస్కు సుగుణవ్వ ,ఓరుగంటి దుర్గయ్య,ఆనంద్,ముత్యం,శ్రీనివాస్,చిట్టి.సీతారాంరెడ్డి,సింగరి.శ్రీనివాస్,కొట్టేపల్లి.గణేష్ఓరుగంటి.రాములు,మోహన్,తిరుపతి,లక్ష్మణ్,మల్లేశం.రాములు,పల్లె.రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ రోడ్ సేఫ్టీ మంత్ సందర్భంగా వేములవాడ టౌన్ లో బైక్ ర్యాలీ



**వేములవాడ జనవరి 19 (మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్ )** వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ బి.వీర ప్రసాద్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటపుడు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, పరిమితికి మించి వేగంగా వాహనాలు నడపకూడదని, వాహనాలు నడిపేటప్పుడు మొబైల్ మాట్లాడకూడదని, అదేవిధంగామైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఇది చట్టరీత్యా నేరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రమేష్, ప్రేమ నందు, ట్రాఫిక్ ఎస్ఐ. రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవంలో బైకు ర్యాలీ



**గంభీరావుపేట జనవరి 19 మన వార్త( ప్రతినిధి )** గంభీరావుపేట మండల కేంద్రంలో ఆదివారం రోజున రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలు నడిపేటపుడు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, పరిమితికి మించి వేగంగా వాహనాలు నడపకూడదని, వాహనాలు నడిపేటప్పుడు మొబైల్ మాట్లాడకూడదని, అదేవిధంగామైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఇది చట్టరీత్యా నేరమని ఎస్సై ఎల్.శ్రీకాంత్ తెలిపారు. బైక్ ర్యాలీలో పలువురు గ్రామస్తుల తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవి సేవాదళ్ అధ్యక్షుడు గా రావికంటి చంద్ర శేఖర్ ప్రమాణ స్వీకారం



హుస్నాబాద్ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ సేవాదళ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం మహోత్సవం మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్యవైశ్య కార్పొరేషన్ కాలువ సుజాత తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగిందని నాకు పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ సేవాదళ్ మహిళ అధ్యక్షురాలు మాధవి, ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా యువజన విభాగం అధ్యక్షులు నాగేష్, సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి సముద్రాల హరినాథ్, గజ్వేల్ మండల్ అధ్యక్షుడు జగ్గయ్య గారు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ రక్షణతో పాటు కుటుంబం క్షేమం కోసం ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించాలి




**-రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమాలు పాటించాలి...**

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్...**

**వేములవాడ జనవరి 19 ( మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్ )** ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన స్వీయ రక్షణతో పాటు తన కుటుంబ క్షేమం కోసం హెల్మెట్ తప్పక ధరించాలని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్-రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.జాతీయ రోడ్ భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని కొత్త బస్టాండ్,అంబేద్కర్ చౌరస్తా, నేతన్న చౌరస్తా,కొత్త చేరువు, చంద్రంపేట,అంబేద్కర్ చౌరస్తా,గాంధీ చౌరస్తా మీదుగా బతుకమ్మ ఘాట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.బైక్ ర్యాలీలో జిల్లా పోలీస్ అధికారులు , సిబ్బంది,బెటాలియన్ సిబ్బంది,పట్టణ ప్రజలతో కలిసి పాల్గొన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాహనదారులు చేసే చిన్న చిన్న తప్పిదాల కారణంగా జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా వాహనదారులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని,ముఖ్యంగా ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం తనవంతు బాధ్యత గుర్తించాల్సిన అవసరం వుందని. ట్రాఫిక్ నియమాలను అతిక్రమించి వాహనాలను నడపడం ఒక హీరోయిజంగా భవించవద్దని, అలసత్వం వలన జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా కుటుంబాలు వీధిన పడుతున్నాయని, వాహనదారుడు క్రమశిక్షణతో వాహనలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించుకోవచ్చని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని తెలిపారు.వాహనదారులు జరిమానాలు పడ్డాయని అనుకోకుండా వుండాలంటే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అలాగే రోడ్డు ప్రమాదాల్లో అధికంగా తలకు గాయం కావడం వలన ద్వీచక్రవాహనదారులు మరణించడం జరుగుతోంది. కావున, ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ తప్పని సరిగా ధరించి వాహనం నడపాలని అన్నారు.జాతీయ రోడ్ భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమలపై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.ఈ ర్యాలీలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కృష్ణ, వీరప్రసాద్, ఆర్.ఐ రమేష్, ఎస్.ఐలు పోలీస్ సిబ్బంది,బెటాలియన్ సిబ్బంది ,పట్టణ ప్రజలు,యువకులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు...



**-దరఖాన్తు చేనుకొని వారి నుండి దరకాన్తా స్వీకరిస్తాం...**

**ములుగు జనవరి 19 మనవార్త**

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంధించుటకు చర్యలు తీసుకొంటున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పరిశీలనకు వచ్చే అధికారులు, సిబ్బందికి,గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో తెల్ల పేపర్ పై స్వీకరించిన దరఖాస్తులు,మీసేవ కేంద్రాల్లో పెండింగ్లో ఉన్న దరఖాన్తులు, వరిగణనలోకి తీసుకుంటామని,మిస్ అయిన దరఖాస్తుదారుడు గ్రామ సభలో తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.నాలుగు పథకాల అమలును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈనెల 26వ తేదీ నుండి అమలు చేయనున్న నేపథ్యంలో ఎలాంటి అసత్య ప్రచారాలకు ప్రజలు నమ్మవద్దని కలెక్టర్ కోరారు.ఇది నిరంతర ప్రక్రియ అని,అర్హత కలిగి దరకాస్తూ చేయని వారు దరకాస్తూ చేసుకోవాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా లబ్ది చేకూరుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

*రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించిన*

# ఉచిత రక్త నాళాల వైద్య శిబిరం



**వేములవాడ జనవరి 19 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్య వైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు వేములవాడ పట్టణం లోని శ్రీ ఆర్య వైశ్య వాసవి నిత్యన్న సత్రం లో "ఏషియన్ వాస్కులర్ హాస్పిటల్, హైదరాబాద్" వారి చే "ఉచిత రక్త నాళాలు వైద్య శిబిరం "ఏర్పాటు చేయడం జరిగింది, దాదాపు 200 మంది ఈ రక్త నాళాల వ్యాధి తో బాధ పడుతున్న బాధితులు ఈ ఉచిత సదవకాశాన్ని వినియోగించుకున్నారు ,దాదాపు 5 వేల రూపాయలు గల చికిత్సలు ఈ హాస్పిటల్ వారిచే ఉచితంగా అందిచడం జరిగింది, వారికి ఉచితంగా టెస్ట్ లు చేసి అవసరం ఉన్న వారు తమ హాస్పిటల్ కు వస్తే తక్కువ ఖర్చు తో ఆపరేషన్ లు కూడా చేస్తామని ఇంచార్జి డాక్టర్ కుమార్, డాక్టర్ శశి లు తెలిపారు. ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని, ఇట్టి కార్యక్రమం వాసవి ఆర్య వైశ్య వాసవి నిత్యన్న సత్రం అధ్యక్షులు కృషి రత్న బుస్సా శ్రీనివాస్ కృషి తో ఏర్పాటు చేయడం జరిగిందని వారికీ, ఈ కార్యక్రమం ను విజయ వంతం చేసిన ప్రతి ఒక్కరికి రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్య వైశ్య సంఘం (మహాసభ) జిల్లా అధ్యక్షులు బుస్సా దశరథం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్య వైశ్య ప్రముఖులు ఛీకోటి శ్రీహరి, నగుబోతు రవీందర్, సిద్ధం శెట్టి వేణు,చేపూరి గణేష్, కటకం జనార్దన్, చకినాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కె.వి.ఆర్ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం..




**జగిత్యాల్ జనవరి 19 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
జగిత్యాల జిల్లాలో 26వ వార్డు ఇస్లాంపురలో కె.వి.ఆర్ హాస్పిటల్ డాక్టర్ ఎండి జావిద్ ఆలీ జనరల్ మెడిసిన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ రెండు వందలు సంఖ్య పైగా మధుమేహ వ్యాధిగ్రస్తులకు మరియు బిపి థైరాయిడ్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుమేహ వ్యాధిగ్రస్తులకు మరియు బిపి థైరాయిడ్ వ్యాధిగ్రస్తులకు వ్యాధుల పట్ల పలు అవగాహన సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఇస్లాంపుర 26వ వార్డు కౌన్సిలర్ షకీల్ పట్వారి మరియు మహమ్మద్ ఇక్బాల్ మహమ్మద్ మహమూద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలే నా ప్రాణం ప్రజా సేవ కోసమే నా జీవితం అంటున్న యువ నాయకుడు

**కల్వకుర్తి.మన వార్త ప్రతినిధి.జనవరి 19**
**-17.18. వార్డులలో కౌన్సిలర్ గా బరిలో దిగుతున్న అమర్ బీన్ అబ్దుల్లా(పప్పు)..**
కల్వకుర్తి పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ పాత నగర పంచాయతీ కల్వకుర్తి మున్సిపాలిటీ 17వ వార్డ్ 18వ వార్డులో బరిలో దిగుతున్న యువ నాయకుడు అమర్ బిన్ మొహమ్మద్ ఉర్ఫ్ (పప్పు).స్వతంత్ర అభ్యర్థిగా బారి లో దిగడం ఖాయమని అవకాశం ఇస్తే పార్టీ నుండి పోటీ చేస్తానని ఈ రెండు వార్డులలో జరగని అభివృద్ధి పనులు తన సొంత ఖర్చులతో చేయిస్తానని 17. వార్డ్ 18 వార్డ్ ప్రజలు ఆశీర్వదిస్తే కాలనీలలో జరగని అభివృద్ధి పనులనుఉన్నతఅధికారులతో మాట్లాడి చేయించడానికి కృషి చేస్తానని వారు చేయని యెడల తన సొంత నిధులతో అట్టి పనులను పూర్తి చేయిస్తానని మనకున్న దాంట్లో ప్రజలకు సేవలు చేస్తే ఆ ఆనందం వేరు ఉంటుందని ఈ రెండు కాలనీలలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తేవాలని 17వ18వ వార్డుల అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్లడం జరుగుతుందని ఈ రెండు కాలనీలోని ప్రజలు తమకు సహకరించాలని ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తేవాలని ఆయన మీడియా మిత్రులకు తెలియజేశారు.

## బైక్ అదుపుతప్పి సైడ్ డ్రైనేజీలో పడి ఒక వ్యక్తి మృతి




**-మరొక వ్యక్తి పరిస్థితి విషమం...**
**ఇల్లందకుంట జనవరి 19( మన వార్త ప్రతినిధి)** :కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలో ఎస్బిఐ బ్యాంకు దగ్గర బైక్ అదుపుతప్పి సైడ్ డ్రైనేజీలో పడి ఒక వ్యక్తి మృతి చెంది మరొకరి పరిస్థితి విషమంగా ఉన్న ఘటన చోటు చేసుకుంది హుజురాబాద్ మండలంలోని ఇందిరానగర్ గ్రామానికి చెందిన సకినాల నరేశ్ తన అత్తగారిల్లు పాతర్లపల్లి వెళ్తున్న క్రమంలో తనతో పాటు బాబాయి జైపాల్ తో కలిసి వెళు తుండగా ఇల్లందకుంట మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకు దగ్గరలో అదుపు తప్పి సైడు డ్రైనేజీలో పడినారు నరేష్ అక్కడికక్కడే మృతి చెందాడు తనతో ప్రయాణిస్తున్న తన బాబాయి జైపాల్ పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు మృతి చెందిన నరేష్ భార్యతో పాటు రెండు నెలల పాప ఉందని స్థానికులు తెలిపారు.

## చిన్న నాటి మిత్రుడు మిట్టపెల్లి రమేష్ తన పుట్టినరోజు సందర్భంగా వేములవాడ రాజరాజేశ్వర స్వామి పట్టు వస్త్రంతో సన్మానించి లడ్డు ప్రసాదం అందించిన తెలంగాణ రాష్ట్ర వికలాంగుల హక్కుల సాధన సమితి కరీంనగర్ జిల్లాఅధ్యక్షులు ఓదెల నరేష్



**వేములవాడ జనవరి 19 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఓదెల నరేష్ తన మిత్రుడు రమేష్ కూడా ఇదే గ్రామానికి చెందిన వాళ్ళు తాను నర్సరీ నుండి పదవ తరగతి వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్శకుర్తి హై స్కూల్లో చదువుకున్నారు ఈ ఆపద వచ్చిన ఏ సంపద వచ్చిన ఒకరికొకరు షేర్ చేసుకునే వాళ్ళు అని గుర్తు చేసుకున్నారు ఓదెల నరేష్ ఆదివారం రోజున తన మిత్రుడు రమేష్ 30 వ పుట్టినరోజు సందర్భంగా వేములవాడ రాజన్న పట్టు వస్త్రంతో సన్మానించిన ఓదెల నరేష్ తన మిత్రుడు రమేష్ పుట్టినరోజు సందర్భంగా వారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వేములవాడ రాజన్నను కోరుకుంటున్న తన మిత్రుడు ఓదెల నరేష్.

# ఎఎస్పి ఆధ్వర్యంలో ఐటిడిఎ ముందు ధర్నా,ర్యాలీ




**వెంకటాపురం జనవరి 19 మనవార్త**
ఆదివాసి చట్టాలను ప్రతిష్టంగా అమలు చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 20వ తారీఖున జరిగే ర్యాలీ,మహాధర్నను విజయవంతం చేయాలని కరపత్రాలను ఆదివాసి గ్రామాలలో విడుదల చేయడం జరిగినది. ఈ క్రమంలో భాగంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణబాబు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల కోసం ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక ఐటిడిఏ ఉన్న అందని అభివృద్ధి ఫలాలు కనీసం త్రాగునీటికి కూడా నోచుకోలేని ఆదివాసి గ్రామాలు ఉన్నాయన్నారు. ఏజెన్సీ అడవి బిడ్డలే కానీ హక్కులు మాత్రం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివాసి హక్కులు చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని ఆదివాసుల జీవోలను అమలు చేయాల్సిన అధికారులు ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనేతరులకు హక్కులు కల్పించడానికి కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. అందుకే మనం ఐటీడీఏల ముందు మన ఆదివాసి హక్కులు,మన చట్టాలు,మన ఉద్యోగం,మన ఉపాధి, మనభూమి,మన రిజర్వేషన్,మన మనుగడను పరిరక్షించుటకై ఉద్యమిద్దం ఆదివాసి సమాజ భవిష్యత్తు కై ఉద్యమిద్దాం మన హక్కులు,మన చట్టాల్ని రక్షించుకుందాం రండి కదలి రండి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షులు రాంబాబు, తుర్స నరసింహారావు,రామకృష్ణ, సంధ్య, పావని, నళిని, శంకర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## హనుమకొండలో ఘనంగా లలితా జ్యూవెల్లరీ షాప్ ప్రారంభం




**-57వ బ్రాంచ్ ను ప్రారంభించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,ఎమ్మెల్యే నాయిని,మేయర్ సుధారాణి..**
**హనుమకొండ జిల్లా (మనవార్తప్రతినిధి)జనవరి 19**: హనుమకొండ జిల్లా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధి లో ని రాయపురలో నూతనంగా ఏర్పాటు చేసిన లలితా జ్యువెలర్స్ 57 బ్రాంచ్ ఆదివారం ఘనంగా ప్రారంభం అయింది. ఈ బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, లలితా జ్యువెల్లర్స్ ఎండీ ఎం.కిరణ్‌కుమార్‌తో కలసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య లలితా జ్యువెల్లర్స్ షోరూమ్ ను ప్రారంభించారు.అనంతరం ఎంపీ కావ్య, ఎమ్మెల్యే నాయిని,మేయర్ మాట్లాడుతూ వ్యాపార రంగంలో హైదరాబాద్ తరువాత వరంగల్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇలాంటి వ్యాపార సంస్థల ఏర్పాటుతో ఎంతో మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. వరంగల్ నగర ప్రజలు నగల కోసం హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లకుండా లలితా జ్యువెలరీ మనకు అందుబాటులోకి వచ్చిందని అన్నారు. దక్షిణ భారతదేశంలో అగ్రగామిగా గుర్తింపు తెచ్చుకున్న లలితా జ్యువెల్లరి అన్ని ప్రాంతాల వారికి తక్కువ తరుగు, తక్కువ ధరలో నగలు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రజల మన్ననలు పొందుతున్నదని చెప్పారు. ఈ సందర్భంగా లలితా జ్యూవెల్లరీ యాజమాన్యాన్ని వారు అభినందించారు. వినియోగదారులకు నాణ్యమైన బంగారు ఆభరణాలను అందుబాటు ధరలలో అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ పెట్టి అన్నను చంపిన తమ్ముడు



రక్త సంబంధాన్ని మర్చి సొంత అన్ననే తమ్ముడు కడతేర్చిన ఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం బిక్యతండా పంచాయతీ ననూతండాలో చోటుచేసుకుంది. తూప్రాన్ సీఐ రంగ కృష్ణ వివరాల ప్రకారం%ొ% ననూతండాకు చెందిన తేజావత్ చందర్‌కు శంకర్ (28), గోపాల్ (22) ఇద్దరు కుమారులు సంతానం. గోపాల్ ఈ మధ్యనే ఓ చోరీ కేసులో జైలు నుంచి విడుదలయ్యాడు. అన్నదమ్ములిద్దరికీ గతంలో గొడవలు జరిగాయి. ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్న తమ్ముడు గోపాల్ ఎలాగైనా అన్న శంకర్‌ను చంపాలని నిర్ణయించకున్నాడు. శనివారం రాత్రి అన్నదమ్ములు ఇద్దరు ఒకేరూమ్‌లో పడుకున్నారు. రాత్రి 12:30 గంటల ప్రాంతంలో నిద్రలేచిన గోపాల్ అన్న శంకర్ కాలికి, చేతికి విద్యుత్ వైర్లు కట్టి స్విచ్ బోర్డులో పెట్టడంతో షాక్‌కు గురై మృతిచెందాడు. శంకర్ అరుపులకు లేచిన తండ్రిని చూసి గోపాల్ పరారయ్యాడు. విషయం తెలుసుకున్న తూప్రాన్ సీఐ రంగ కృష్ణ పోలీసు సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడి తండ్రి చందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. నిందితుడు గోపాల్‌ను 8 గంటల్లోపే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.